# <u>అదివో అల్లదివో శ్రీ హరివాసము</u>

అన్నమాచార్య

అదివో అల్లదివో శ్రీ హరి వాసము
పది వేల శేషుల పడగల మయము ॥ అది ॥

అది వేంకటాచల మఖిలోన్నతము
అదివో బ్రహ్మాదుల కపురూపము
అదివో నిత్య నివాస మఖిల మునులకు
అదే చూడుడు, అదే మ్రొక్కుడు, ఆనంద మయము
అదే చూడు, అదే మ్రొక్కు ఆనంద మయము ॥ అది॥

చేంగట నల్లదిగో శేషాచలము
నింగి నున్న దేవతల నిజవాసము
ముంగిట నున్నదదిగో మూల నున్న ధనము
బంగారు శిఖరల బహు బ్రహ్మ మయము ॥ అది॥

కైవల్య పదము వేంకట నగమదివో
శ్రీ వేంకట పతికి సిరులైనదీ
భావింప సకల సంపద రూప మదివో
పావన ములకేల్ల పావన మయము ॥ అది॥